చకచకా..


శంకుస్థాపన చేస్తున్న మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (ఫైల్)

- పుంజుకున్న ఆసుపత్రి నిర్మాణ పనులు...
- జిల్లా కేంద్రంలో జీ+6తో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- ఏడాది క్రితం శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు
- దాంతో పాటే మాతా, శిశు ఆరోగ్యం కేంద్రానికి కూడా
- రూ. 324 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణం

మంచిర్యాల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ప్రభుత్వపరంగా నిర్మించతలపెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం పనులు వేగం పుంజుకున్నాయి. జీ+6 అంతస్తులతో నిర్మించనున్న ఆసుపత్రికి రూ. 324 కోట్లు ఖర్చవుతాయని అంచనా. ఆసుపత్రి నిర్మాణ పనులకు గత ఏడాది నవంబరు 21న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షే మ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం జీ+2 అంతస్తుల నిర్మాణం కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా సమీపంలోని రోడ్లు, భవనాల శాఖకు చెందిన పాత ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి అధికారులు స్థలం ఎంపిక చేయగా, స్థలాన్ని వైద్య ఆరోగ్యశాఖకు రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఆ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం, ఆర్‌అండ్‌బీ కార్యాలయం, ప్రభుత్వ అతిథి గృహం, ఆర్డీవో కార్యాలయాలను కూల్చివేశారు.

ఆర్డీవో కార్యాలయంతోపాటు ఎన్ హెచ్‌ఏఐ కార్యాలయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోగల గతంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు కేటాయించిన రెండతస్తుల భవనంలోకి తరలించారు. ఆసుపత్రి నిర్మాణం కోసం తెలంగాణ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తొలి విడుతగా రూ. 50 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ సెప్టెంబరు 12న జీవో 546ను విడుదల చేయగా ఏడాది క్రితమే పనులు ప్రారంభమయ్యాయి.

పొరుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు...

జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో ప్రభుత్వపరంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి తీరు తామన్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు హామీలో భాగంగా ప్రభుత్వం పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ. 324 కోట్ల అంచనా వ్యయంతో ఏడు అంతస్థులతో ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టనుం డగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించారు. దీంతో ఆసుపత్రి నిర్మాణానికి మార్గం సుగమం కాగా...

(తరువాయి 7లో)



రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో అందెశ్రీకి నివాళులు

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సహజ కవి అందెశ్రీకి సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అందెశ్రీగా పేరుగాంచిన అందె ఎల్లయ్య సిద్ధిపేట జిల్లా రేబర్తి గ్రామంలో 1961 జూలై 18న జన్మించారని, చిన్ననాటి నుంచి చదువు లేకున్నా పాటలతో పేరుతెచ్చుకున్నారన్నారు. కొమ్మ చెక్కితే బొమ్మరా, గల్ గల్ గజ్జెల్ల, పల్లె నీకు వందనాలు, మాయమై పోతున్నడమ్మా మనిష న్నవాడు వంటి అనేక ఉత్తమ పాటలు రాసి తెలంగాణ ప్రజల మనసులను గెల్చుకున్నారని తెలిపారు. జయ జయహే తెలంగాణ అనే రాష్ట్ర గీతం రాశారని గుర్తు చేసుకున్నారు. సిద్ధిపేట జిల్లాను అందెశ్రీ సిద్ధిపేట జిల్లాగా నామకరణం చేయాలన్నారు.

ఎస్టీపీపీలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

జైపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలోని 600 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్ 2లో బుధవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. యూనిట్ 2లోని బాయిలర్‌లో ట్యూబ్ లీకేజీ ఏర్పడడంతో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు అధికా రులు తెలిపారు. మరమ్మతులు చేపట్టి త్వరలోనే ఉత్పత్తిని చేస్తామని అధికారి పేర్కొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

తాండూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) :సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ గురుకుల, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అంకం అశోక్, శివ ప్రసాద్‌లు బహుమతులు అందించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వందేమాతర గీతం ఆలాపన


వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : వందేమాతర గీతం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బుధవారం మంచిర్యాల లోని ఆర్‌బీహెచ్‌వీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బీజేపీ నాయకులు వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ వందేమాతర గీతం దేశ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించిదన్నారు. ప్రధాని మోదీ విజన్ ఆత్మ నిర్భర్ భారత్ వికసిత భారత్ 2047లో భాగంగా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను ఉపయోగించి దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు పురుషోత్తం జాజు, దుర్గం అశోక్, జోగుల శ్రీదేవి, కమలాకర్‌రావు, సతీష్‌రావు, రాజ్‌కుమార్, జయరామారావు, రాకేష్, రాజబాబు, నాగేశ్వర్‌రావు, రాజమౌళి, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్య సిబ్బంది

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడాలని వైద్య సిబ్బంది సూచించారు. అరుణక్కనగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం జాతీయ టీకాల కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మమత ఆధ్వర్యంలో చిన్నారులకు టీకాలు ఇచ్చారు. అసంక్రమణ వ్యాధుల గురించి పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులతో నిరంతరం జాగ్రత్తగా ఉండాలి. కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. వృద్ధులు, గర్భవతులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. జీవనశైలి మార్పులతో చాలా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ లింగారెడ్డి, డీపీఈఎంవో రాఘవయ్య, జిల్లామాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య కార్యకర్త వజ్ర, ఆశాకార్యకర్తలు సునీత, లలిత, సుధా పాల్గొన్నారు.

మూగజీవాలకు టీకాలు వేయించాలి

దండేపల్లి నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్థక శాఖ నిర్వహించే పశువైద్య శిబిరాలోని పశుపోషకులు గాలికుంటు నివారణ టికాలు తప్పని సరిగా వేయించాలని పశు వైద్యధికారి డాక్టర్ ధన్‌రాజ్ సూచించారు. బుధవారం దండేపల్లిలో 311 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టికాలను వేశారు. ఆయన మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధి నిరోధించడానికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి టీకాలను వేస్తామన్నారు. పశుపోషకులు తప్పని సరిగా టీకాలు వేయించి విలువైన పశు సంపదను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దండేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, నాయకులు లక్కాకు సృజన్, జలపతి, కారోబార్ శ్రీధర్, పశు వైద్య సిబ్బంది స్వాతి, ఇందిర, సత్తయ్య, ప్రభు, కుమార్, వంశీ, పశు పోషకులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన

లక్షెట్టిపేట, నవంబరు, 12 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం షీటీంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీటీం పోలీసులు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినదే ఈషీటీం అన్నారు. షీటీం పో లీసులు ఎప్పుడు మఫ్టీలో ఉంటూ రద్దీ ప్రదేశాలు అయిన బస్టాండ్, సీనిమా థియేటర్లు, కళాశాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటూ పోకిరీలను పసిగడతామని ఎవరైనా మహిళలను, విద్యార్థినులను ఏడ్పిస్తే వెంటనే అక్కడికి చేరుకుని చర్యలు చేపడతామన్నారు. మహిళలు విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 6303923700 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. షీటీం పోలీసులు శ్రావణ్, జ్యోతితో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలి


మామిడితోటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ జిల్లా అధికారి అనిత

దండేపల్లి నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యానవన పంటసాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి కే. అనిత కోరారు. బుధవారం మండలంలోని లింగాపూర్, మామిడిపల్లి, దండేపల్లి గ్రామాలోని సాగు చేసిన మామిడిపల్లి, కూరగాయాల తోట, ఆయిల్ ఫామ్ తోటలను ఆమె సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగులో రైతు సస్యరక్షణ పద్ధతులు పాటించి సాగుచేస్తే పంటలు అధిక దిగుబడి సాధించి మంచి లాభాలు పొందుతారన్నారు. పంటలల్లో వచ్చే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన మెలుకువలు సస్యరక్షణ, తోటల్లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. గ్రామాలోని సాగు చేస్తున్న కూరగాయాల్లో చీడపీడల్లో సస్యరక్షణకు ఏమందులు వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకా ల సబ్సిడీల వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డివిజనల్ అధికారిణి కందుల సహజ, ఆయిల్ ఫామ్ మండల ఇన్‌చార్జి మల్లేష్, రైతు కోండు సత్తయ్య, బొలిశెట్టి గురువయ్య, వివిధ గ్రా మాల రైతులు పాల్గొన్నారు.

రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

జన్నారం, నవంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మందపల్లి గ్రామంలోని మురిగే ఐలయ్య వ్యవసాయ క్షేత్రంలో ఇండాస్ వాలి ఆర్‌వో సీడ్స్ దొడ్డు రకం వంగడం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యసా య శాఖ అధికారి అరుణ్ మాట్లాడుతూ చీడపీడలను తట్టుకునేందు పని చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాలొన్నారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

మంత్రి వివేక్‌వెంకటస్వామి


మంత్రి వివేక్‌వెంకటస్వామికి పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యార్థినులు

జైపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాల తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో 51 వేల మంది ఉపాధ్యాయు లను నియమించిందన్నారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ తదితర సౌకర్యాలను కల్పించామన్నారు. రూ. 2.5 కోట్లతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు గదుల్లో తరగతి గదులు, ల్యాబ్ ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లాలోని కేజీబీవీ విద్యాలయాల్లో విద్యనభ్యసించి ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం 41 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, కేజీబీవీ ఎస్‌వో ఫణిబాల పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే వేదికలు


అధికారులకు ఫిర్యాదు అందిస్తున్న వినియోగదారుడు

చెన్నూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) :విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే విద్యత్ సమస్యల పరిష్కార వేదికలను ఏర్పాటు చేసినట్లు టీజీఆర్‌ఎఫ్ చైర్మన్ నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. వినియోగదారులు ఏ సమస్య ఉన్నా నేరుగా కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చన్నారు. ఎలాంటి సమస్య తలెత్తిన విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుం డా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ వేదికలో వినియోగదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడంతో అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్‌ఎఫ్ ఫైనాన్స్ సభ్యులు కిషన్, రాజాగౌడ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉత్తమ్ జాడే, డీఈ కైసర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ


నస్పూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కకు నీరు పోస్తున్న సీపీ

నస్పూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాలను అదుపు చేయడానికి పటిష్టమైన చర్యలను చేపట్టాలని రామగుండం పోలీస్ కమీషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝూ అన్నారు. నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం సీపీ తనిఖీ చేశారు. రిసెప్షన్, సీసీటీఎన్‌ఎస్ విభాగాల పనితీరు, శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల సంబందించిన కేసులను క్షుణంగా తనిఖీ చేసారు. స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాల వివరాలు, ప్రజల జీవన విధానం, ఇక్కడ పరిస్థితులను తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసీలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలను చేపట్టాలన్నారు. రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి అన్ని శాఖలను సమన్వయం చేసి బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఈ నెల 15న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ పడే కేసులకు సంబంధించిన వ్యక్తులతో మాట్లాడాలని, రాజీ మార్గం రాజామార్గమని సూచించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ మొక్కను నాటారు. అంతకు ముందు పోలీస్ అధికారులు సీపీ అంబర్ కిషోర్ ఝూకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, రూరల్ సీఐ అశోక్, ఎస్సై ఉపేందర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోడు రైతుల ఆందోళన ఉద్రిక్తం

- అధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఆదివాసులు వారిని నిర్బంధించేందుకు అధికారుల ప్రయత్నం
- ఆదివాసులు, అటవీశాఖాధికారుల మధ్య తోపులాట


దండేపల్లిలో ర్యాలీగా వస్తున్న దమ్మనపేట ఆదివాసీలు

లక్షెట్టిపేట, నవంబరు, 12(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ పోడు రైతులకు అటవీశాఖ సిబ్బందికి బుధవారం జరిగిన గొడవ ఉద్రిక్తతకు దారి తీసింది. పోడు భూముల విషయంలో అధికారులు తమను వేధిస్తున్నారని లక్షెట్టిపేట అటవీశాఖ కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లారు. ఇదే అదునుగా బావించిన అటవీశాఖ అధికారులు ఆదివాసీలు కార్యాలయం గేటు లోపలికి రాగానే అందరిని లోపల ఉంచి గేటు వేసి నిర్బంధించే ప్రయత్నం చేసారు. ఇది గమనించిన ఆదివాసీలు గోడ దూకి పారిపోయే ప్రయత్నం చేసారు. పారిపోతున్న గిరిజనులను సిబ్బంది అడ్డుకునే ప్రయత్నంలో అటవీశాఖ అధికారులకు ఇటు గిరిజనులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకరిని ఒకరు తోసుకోవడంతో పలువురు అధికారులతో పాటు గిరిజనులక కూడా స్వల్ప గాయాలయ్యాయి. పారిపోతున్న ఆదివాసీలను అటవీశాఖ సిబ్బంది వెంబడించి పట్టుకుని జీబులో ఎక్కించుకున్నారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న ఆదివాసీలు అధికారుల వాహనానికి అడ్డంగా బైఠాయించి ఆందోళన చేపట్టారు. సుమారు గంట పాటు రోడ్డుపై అధికారులకు, ఆదివాసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు వాహనంలో ఎక్కించిన వారిని అధికారులు దింపేసారు. ఈ విషయమై డీఎఫ్‌వో శివాసీస్‌ను వివరణ కోరగా దండేపల్లి మండలం లింగాపూర్ బీట్ అటవీ భూములను ఆక్రమించిన కేసులో నిందితులను కోర్టులో హాజరు పరిచే సమయంలో అటవీ శాఖ సిబ్బందిపై దాడి చేసి పారిపోయారని తెలిపారు. దాడిలో గాయపడ్డ కొందరు సిబ్బందిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామని వివరణ ఇచ్చారు.

పోడు భూములకు పట్టాలివ్వాలని నిరసన ర్యాలీ

దండేపల్లి : అడవి ప్రాంతాన్ని నమ్మకొని ఏళ్ల తరబడి అటవీ సంపదపై ఆదారపడి జీవిస్తున్న ఆదివాసి గిరిజనులకు పోడు భూముల పట్టాలివ్వాలని దమ్మనపేట ఆదివాసి గిరిజనులు డిమాండ్ చేశారు. బుధవారం జన్నారం ఎఫ్‌డివో రామ్మోహన్‌కు పోడు పట్టాలిచ్చి, తామపై అక్రమంగా పెట్టిన కేసులన్నింటిన్ని ఎత్తివేయాలని గిరిజనులు వినతిపత్రాన్ని అందజేశారు.

గిరిజనులు మాట్లాడుతూ తరతరాలుగా తమ తాతల కాలం నుంచి లింగాపూర్ బీట్‌లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నామన్నారు. తాము సాగు చేసిన పంటలను నాశం చేయడమే కాకుండా తాము వేసుకున్న గుడిసెలను తొలగించే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు. కలెక్టర్‌తో పాటు జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులతో చర్చలు జరిగాయన్నారు. తమకు ఉపాధి కల్పిస్తామని హామీ కూడా ఇచ్చారన్నారు. దీంతో అటవీ శాఖ అధికారులు చర్చల పేరిట పిలిచి తామపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టాలని చూస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కలెక్టర్, డిఎఫ్ వోలను కలిసి తామ సమస్యపై విన్న వించగా తామపై కేసులు ఎత్తివేస్తామని హామీ కూడా ఇచ్చార న్నారు. అటవీలో వేసిన గుడిసెలను తొలగించి అటవీ నుంచి తామను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఆదివాసి గిరిజనులు వినతిపత్రాన్ని సమర్పించారు. తామపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయక్ పోడ్ సంఘం నాయకులు, దమ్మనపేట, రాముగూడ ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

కాలువలు అధ్వానం.. సాగు ప్రశ్నార్థకం

- ఉబికి వస్తున్న జలం..నీరందక దైన్యం
- నిజాం జలాశయంపై పాలకుల నిర్లక్ష్యం
- అన్నదాతలకు అవస్థలు


శిథిలావస్థకు చేరిన మత్తడి తూము

బెజ్జూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వానాకాలంలో వరుసగా కురిసిన వర్షాలతో రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారు. పంట దిగుబడి రాక దయనీయ పరిస్థితి నెలకొంది. యాసంగి పంటైనా సాగు చేసి అప్పులు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. కానీ జలాశయాల పరిస్థితి అధ్వానంగా తయారైంది. పూడిక చేరడం, పిచ్చి మొక్కలు, ఆయా చోట్ల కాలువలు మూసిపోవడంతో అయోమయం నెలకొంది. ఇరిగేషన్ అధికారులు ఆయా పనులకు ప్రతిపాదనలు పంపినా మంజూరు కాకపోవడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రెక్కలు ముక్కలు చేసి పంటలు పండించే రైతన్నలు ఉన్నా వారికి సాగునీరు లేక వర్షాధార పంటలను వేస్తూ కాలం కలిసి రాక తీవ్రంగా నష్టపోతున్నారు. మూడు కాలాల పాటు సాగు నీరు అందితే ఇక్కడి పొలాలు పచ్చదనాన్ని సంతరించుకుంటాయి. బెజ్జూరు మండలంలోని మత్తడి స్ప్రింగ్ ఆనకట్ట జలాశయం ఉన్నా సాగు నీరందించే పరిస్థితి లేదు. కాలువలు మొత్తం ధ్వంసమయ్యాయి. కాలువల్లో ఇసుక, పూడిక నిండి నీరవ్వలేని పరిస్థితి నెలకొంది.

1903లో నిర్మాణం..

బెజ్జూరు మండల కేంద్రంలోని ఐదు కిలోమీటర్ల దూరంలోని పచ్చని అటవీ ప్రాంతంలో ఉబికి వస్తున్న జలాలను చూసి వృథాగా పోతున్న జలవనరులను ఒడిసి పట్టుకోవాలన్న ఉద్దేశ్యంతో అప్పటి నిజాం రాజు 1903లో మత్తడి అటవీ ప్రాంతంలో ఆనకట్ట నిర్మించాడు. ఈ ప్రాంతానికి వేటకు వచ్చిన నిజాం రాజు అటవీ ప్రాంతంలో ఊట్ల ప్రాంతం నుంచి ఉబికి వస్తున్న జలాలను ఒడిసి పట్టి సాగునీటికి నీరు అందించి రైతుల పంటలు సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు పునాది వేశాడు. దీని కింద సుమారు 800ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగు నీరు అందేది. ఆయకట్టు కింద బెజ్జూరు, ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్ గ్రామాల రైతులు పంటలు సాగు చేస్తారు. క్రమంగా దీని ఆయకట్టు విస్తీర్ణం పూర్తిగా తగ్గుతూ వచ్చి ఇప్పుడు కేవలం 200ఎకరాలకు పైగా మాత్రమే సాగు నీరందుతోంది. పాలకులు దీని మరమ్మతులపై పట్టించుకోకపోవడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. అప్పట్లో మత్తడి స్ప్రింగ్ ఆనకట్టకు మరమ్మత్తులు చేయని కారణంగా నిజాం ఆశయం నెరవేరడం లేదు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర హయాంలో దీని మరమ్మతులు చేపట్టారు. కాలువలు నిర్మించి, మత్తడి కొత్తగా నిర్మించినా ఇప్పుడు ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం నీటి కాలువలు పూర్తిగా ఇసుకతో నిండి పూడిక పెరిగింది. దీంతో కాలువల నుంచి సాగునీరు అందడం లేదు. మత్తడి కూడా శిథిలావస్థకు చేరడంతో రైతులు అ

మరమ్మతులు కరువు..

యోమయానికి గురవుతున్నారు. మత్తడికి లోపల నీరు ఆగేచోట కూడా పూర్తిగా ఇసుక నిండిపోయింది. దీంతో నీరంతా కాలవల ద్వారా వెళ్లకుండా పొలాలకు చేరడం లేదు. మత్తడి వద్ద ఏర్పాటు చేసిన తలుపులు కూడా శిథిలమయ్యాయి. దీని ఆయకట్టు కింద కొన్ని దశాబ్దాలుగా రైతులు రెండు పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇప్పుడు కేవలం ఒక పంటకు కూడా పూర్తిస్థాయిలో సాగు నీరందక దైన్యంగా మారింది. ఆయకట్టు రైతులు వర్షాలు కురవని సమయంలో ఆయిల్ ఇంజన్ల ద్వారా కాలువల నుంచి సాగునీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో రైతుల పంటలకు అందడం లేదు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టినట్లయితే రైతులకు రెండు పంటలకు పుష్కలంగా సాగు నీరందే అవకాశం ఉంది.

వృదాగా పోతున్న జలాలను సద్వినియోగం చేసుకోవాలన్న తపనతో ఏర్పాటు చేసిన జలాశయంపై ప్రస్తుత పాలకులు దీన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

ఇసుక మేటలు తొలగిస్తే..

మత్తడి స్ప్రింగ్ ఆనకట్ట కాలువల్లో నిండిన ఇసుకను తొలగిస్తే రైతులకు మేలు కలిగే అవకాశం ఉంది. మత్తడి లోపల నీరు నిల్వ ఉండే చోట పూర్తిగా ఇసుక నిండడంతో సాగు నీరు నిల్వ లేకుండా పోతోంది. కాలువల్లో, మత్తడి లోపల నుంచి ఇసుకను తొలగిస్తే ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరందే అవకాశం ఉంటుందని రైతులు భావిస్తున్నారు. మత్తడి లోపలి బాగంలో నిండిన ఇసుకను తొలగిస్తే వానాకాలం, యాసంగి పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఎంతో ఘన చరిత్ర కలిగిన స్ప్రింగ్ ఆనకట్టను పాలకులు పట్టింపులేనితనంగా వ్యవహరిస్తుండడంతో సాగు నీరందడం లేదు. పాలకులు మరమ్మతుపై దృష్టి సారిస్తే రైతులకు మేలు జరుగనుంది.

ప్రతిపాదనలు పంపించాం..

అజయ్, ఇరిగేషన్ డీఈ, కాగజ్‌నగర్

బెజ్జూరు మత్తడి స్ప్రింగ్ ఆనకట్ట మరమ్మత్తుల కోసం గతంలోనే ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపించాం. ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరందని విషయం దృష్టికి వచ్చింది. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేయిస్తాం.


వృథాగా పోతున్న సాగునీరు

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి దత్తారాం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగులకు ఈ నెల 14న తేదీ నుంచి నిర్వహించే సదరం, యూడీఐడీ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి దత్తారాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న మూగ చెవిటి, 17న కంటి చూపు, 18న మానసిక వైకల్యం, 21న ఎముకలు, 25న రక్తస్రావ రుగ్మత, సికిల్ సెల్, తలసేమియా, హిమోఫిలియాకు సంబంధించి వారికి పరీక్షలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. స్లాట్ బుక్ చేసుకొన్న తరువాత సంబంధిత తేదీల్లో శిబిరాలకు హాజరు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సూచించారు.

ర్యాలీకి తరలిరావాలి

వాంకిడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 15వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలి రావాలని రైతు హక్కుల పోరాట సమితి జేఏసీ జిల్లా అధ్యక్షుడు జయరాం బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు శాంతిర్యాలీ నిర్వహించి డిమాండ్లపై వినతిపత్రం అందజేస్తామని తెలిపారు

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నాయకులు

జైనూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పరంగా మారుమూల గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ అన్నారు. మండలంలోని ఆశపెల్లి (రామునాయక్ తండా) గ్రామాన్ని చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిర్మించిన మురుగుకాలువలు, సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం డబ్బులు అకౌంట్లలో వేస్తుం దన్నారు. అంతకు ముందు అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్‌ను చైర్మన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, వైస్ ఎంపీపీ పెందుర్ ప్రకాష్, మాజీ సర్పంచులు రాథోడ్ సవితబాయి, జాదవ్ ధురిబాయి, నాయకులు మేస్రాం అంబాజీరావ్, రాథోడ్ రాందాస్, జాదవ్ ధరంసింగ్, సుద్దాల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ జల్పతరావ్, కాంబ్లే ధమ్మపాల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి


కొనుగోలు కేంద్రం ఏర్పాటు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

రెబ్బెన, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండలంలోని నారాయణపూర్, కొమురవెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు స్థలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లకు 40 కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, తూకం యంత్రాలు, ప్యాడీక్లీనర్లు, ట్యాబ్‌లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల కోసం తాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిబ్బందికి సూచించామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాన్నారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

నెన్నెల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): దాడి చేసి గాయపర్చడంతో పాటు చంప ుతామని బెదిరించిన నలుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మైలారం గ్రామానికి చెందిన కొమ్ము రాజేష్, భాగ్యలక్ష్మి, రామక్కలపై అదే గ్రామానికి చెందిన కొమ్ము నాగయ్య, రామక్క, మహేష్, సాయికుమార్‌లు గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసి గాయపరిచారని చెప్పారు. గతంలో ఇరు కుటుంబాల మధ్య భూతగాదా ఉండగా ఆ కేసులో కోర్టు తీర్పు రాజేష్‌కు అనుకూలంగా వచ్చిందన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బాలింత మృతి


అనురాధ(ఫైల్)

కాసిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాసిపేట మండలంలోని సోనాపూర్‌కు చెందిన బాలింత కుడిమేత అనురాధ (35) బుధవారం మంచిర్యాల మాతా శిశు కేంద్రంలో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం అనురాధ సోనాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తుంది. ఆమె భర్త లక్ష్మణ్ సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. అనురాధ ఏడు నెలల గర్భిణి కావడం తో మంగళవారం సాయంత్రం అస్వస్తతకు గురైంది. దీంతో కు టుంబీకులు మంచిర్యాలలోని మాతా శిశు కేంద్రానికి తరలించారు. వైద్యులు ఆపరేషన్ చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ బలహీనంగా ఉండడంతో వైద్యులు ఇంక్యుబెటర్‌లో ఉంచారు. ప్రసవం అనంతరం అనురాధ అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతిచెందిందని, కొద్దిసేపు తర్వాత బాబు కూడా మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అనురాధ మొదటి కాన్పులో బాబు పుట్టగా రెండవ కాన్పు కోసం ఆసుపత్రిలో మృతిచెందడంతో సోనాపూర్‌లో తీవ్ర విషాదం నింపింది.

జ్వరంతో గిరిజన మహిళ..


నీలాబాయి(ఫైల్)

కాసిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్రంగూడకు చెందిన గిరిజన మహిళ చిత్రం నీలాబాయి(35) బుధవారం జ్వరంతో ఇంట్లో మృతిచెందింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజులుగా నీలాబాయి జ్వరంతో బాధపడుతుండగా స్థానికంగా ఆర్‌ఎంపీతో వైద్యం చేయించుకుంది. జ్వరం అదుపులోకి రాకపోవడంతో మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. ఆరోగ్యం మెరుగు పడిన తర్వాత మంగళవారం ఇంటికి వచ్చింది. సాయంత్రం మళ్లీ అపస్మారక స్థితిలోకి వెళ్లి బుధవారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. నీలాబాయి భర్త చిత్రం కృష్ణ 12 ఏళ్ల క్రితం ప్రమాదవశాత్తు రాళ్లవాగు ప్రాజెక్టు నీటి కుంటలో పడి మృతిచెందాడు. తల్లిదండ్రులను కోల్పోవడంతో పిల్లలు అనాథలయ్యారు. ఎవరు లేకపోవడంతో వారి రోదనలు స్థానికులను కంటతడిపెట్టించాయి. స్థానికులు డబ్బులు జమ చేసి మృతురాలుకు అంత్యక్రియలు నిర్వహించారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మణ్, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న లావణ్యలను దాతలు ఆదుకుని వారికి సహాయం చేయాలని, చదువులు కొనసాగేలా చూడాలని స్థానికులు కోరారు.

రైలు ఢీకొని యువకుడు..

తాండూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రేచిని -బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు ఢీకొని బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. రాజస్థాన్‌కుచెందిన బల్వంత్(36) తన భార్య బిందుతో కలిసి పత్తి ఏరడానికి 20 రోజుల క్రితం రేచినికి వచ్చాడు. మంగళవారం రాత్రి బహిర్భూమికి రైల్వే ట్రాక్‌వైపు వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం ఉదయం రైల్వే ట్రాక్ వద్ద మృతదేహం కనిపించింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సంపత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

108లో ప్రసవం

దహెగాం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కుంచవెల్లి గ్రామానికి చెందిన మమతను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రసవించినట్లు ఈఎంటీ చంద్రకాంత్, పైలట్ కిష్టయ్యలు తెలిపారు. మమతకు పురిటి నొప్పులు అధికం కావడంతో కుటుంబీకులు 108కి సమాచారం అందించగా కుంచవెల్లి గ్రామానికి చేరుకుని బెల్లంపల్లి ఆసుపత్రికి తరలిస్తున్నారు. మార్గ మధ్యలో మమతకు పురిటి నొప్పులు అధిక కావడంతో 108 అంబులెన్స్‌లోనే ప్రసవించింది. అనంతరం తల్లిబిడ్డలను బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు సురక్షితంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు.



లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాలి


సర్టిఫికెట్ అందజేస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ కార్మికులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్ల జారీ శిబిరం ఏర్పాటు చేయగా, జీఎంతో పాటు సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ హరి పచౌరి, అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులలో ప్రతి నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా అందించాలన్నారు. మొబైల్ యాప్ ఉమాంగ్ ద్వారా తమ సర్టిఫికెట్లను సమర్పించవచ్చని సూచించారు. సమావేశంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఇన్‌చార్జి డీజీఎం(పర్సనల్) ఎం. రాజేష్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సీనియర్ పీవోలు సురేందర్, బి మురళి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఆర్కే 5 ఉద్యోగులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. కోల్‌కట్టర్‌గా విధులు నిర్వర్తించే శనిగారపు క్రాంతి మరణించగా, అతని కుటుంబానికి ఉద్యోగులంతా కలిసి లక్ష 30 వేల రూపాయలు అందించారు. గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణాధికారి శివయ్య, పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, మైన్స్ కమిటీ సభ్యులు మల్లేష్, రాజయ్య, చంద్రమౌళి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కలగానే సూపర్ స్పెషాలిటీ వైద్యం

- ఎదురుచూస్తున్న సింగరేణి ఉద్యోగులు
- రిటైర్డ్ ఉద్యోగులకు సైతం ఉపయోగకరం

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తికి అహర్నిషలు శ్రమిస్తూ తద్వారా దేశానికి సేవలందించే సింగరేణి కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం కలగానే మారింది. యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రధాన, ఏరియా ఆస్పత్రులు, డిస్పెన్సరీల ద్వారా నిరంతరం వైద్యం అందిస్తున్నా, అత్యవసర, మెరుగైన వైద్యం కోసం ప్రైవేటురంగంలో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఈ తరుణంలో కంపెనీ ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయి ఆస్పత్రి ఏర్పాటు చేయాలనే డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. సింగరేణివ్యాప్తంగా విస్తరించి ఉన్న బొగ్గు గనుల్లో సుమారు 42 వేల మంది ఉద్యోగులు పనిచే స్తున్నారు. 80 వేల మంది రిటైర్డ్ ఉదో ్యగులు ఉన్నారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు సరైన సదుపాయం లేదు. సాధారణ ఎన్నికల్లో, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్పొరేట్ ఆస్పత్రి ఏర్పాటు చేయిస్తామని రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు హామీలు ఇస్తున్నా ఆచరణకు నోచుకోవడం లేదు.

ఆయా ఏరియాల్లో..

సింగరేణి ఆధ్వర్యంలో వివిధ ఏరియాల్లో ఒక ప్రధాన ఆస్పత్రి, ఆరు ఏరియా ఆస్పత్రులు, 23 డిస్పెన్సరీలు నిర్వహిస్తున్నారు. వీటిల్లో 300 మంది వైద్యులు, 1100 మంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే స్పెషలిస్టు డాక్టర్లు లేకపోవడంతో రోగులు చాలా కష్టాలు పడుతున్నారు. ఫలితంగా అత్యవసర సమయంలో సింగరేణి వైద్యులు ప్రైవేటుకు చెందిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఈ



విధంగా రిఫరల్ కేసులకు సింగరేణి సంస్థ ప్రతి యేటా సుమారు 100 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో కొన్ని సమయాల్లో రిఫరల్ కేసులను సైతం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు తీసుకోవడం లేదు. తీసుకున్నా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనికి కారణం వైద్యం చేసినందుకు ప్రైవేటు ఆస్పత్రులకు సింగరేణి సంస్థ నిమ్స్ టారిఫ్‌తో చెల్లింపులు చేపడుతోంది. ఆ రేట్లు తక్కువగా ఉండడం వల్ల నిర్వాహకులు శ్రద్ధ చూపడం లేదు. కార్పొరేట్ హాస్పిటల్ రిఫరల్ చార్జీలను నిమ్స్ రేట్ల నుంచి సీజీహెచ్‌ఎస్ రేట్లకు మార్చాలని కార్మిక సంఘాలు కోరుతున్నా యాజమాన్యం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మంచిర్యాల పట్టణాలలో 192 ఎంప్యానల్ ఆస్పత్రులున్నా కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఆస్పత్రితో ఆర్థిక మిగులు

సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటైతే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందుతుంది. కంపెనీ రిఫరల్ ఆస్పత్రులకు చెల్లించే వందల కోట్ల రూపాయలు మిగులుతాయి. ఆస్పత్రి నిర్వహణ ఖర్చు సైతం అతి తక్కువగా ఉంటుంది. సంస్థకు చెందిన వైద్యులు, వైద్య సిబ్బందిని సేవల కోసం వినియోగించుకోవచ్చు. ప్రైవేటు ఆస్పత్రుల్లో థైరాయిడ్, ఎంఆర్ఐ, తదితర పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లే ఇబ్బందులు తప్పుతాయి. మందులు, సిటీ స్కానింగ్‌లు వెంటనే అందుతాయి. మెరుగైన వైద్యం అందించేందుకు వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

నిర్మాణాత్మక సమావేశంలో..

ఈ ఏడాది మార్చి 7వ తేదీన హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం(ఏఐటీయూసీ)తో నిర్వహించిన నిర్మాణాత్మక సమావేశంలో వైద్య సదుపాయాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగుల కోసం హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించాలని అలా కుదరనిపక్షంలో ఇతర ప్రభుత్వ రంగ సంస్థల మాదిరిగా కార్పొరేట్ ఆస్పత్రులలో వైద్య చికిత్సను సులభతరం చేయడానికి ఉద్యోగులకు ఆరోగ్యకార్డులు జారీ చేయాలని గుర్తింపు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రిఫరల్ చెల్లింపులకు అవుతున్న రూ.100 కోట్లను పెట్టుబడిగా పెట్టి సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించాలని కోరగా, తర్జన భర్జనల అనంతరం యాజమాన్యం అంగీకారం తెలిపింది. దీని ప్రకారం ఏదైనా 200 పడకల ఆస్పత్రిని లీజుకు తీసుకోవాలని లేదా కొనుగోలు చేయాలని సీఎండీ ఎన్. బలరాం నిర్ణయించారు. ఈ మేరకు సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు దీనిపై అడుగులు పరిస్థితి లేక పోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు.

రూ. 21 వేల సీలింగ్ ఎత్తివేయాలి

శ్రీరాంపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐలో 21 వేల సీలింగ్ ఎత్తివేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(ఎస్‌సీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఓసీపీలో బుధవారం నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈఎస్ఐ అమలు చేయడానికి కార్మికుల వేతనంపై రూ.21 వేల సీలింగ్ విధించిందన్నారు. ఫలితంగా రూ. 21 వేలు దాటి స్కిల్డ్ కార్మికులకు, సెక్యూరిటీ, కన్వేయన్స్ డ్రైవర్లు, సూపర్‌వైజర్లకు ఈఎస్ఐ అమలు కాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనంలో బోనస్ కలుపడంతో కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్యం అందకుండా పోతుందని అన్నారు. యా జమాన్యాల లాభాలపై లేని సీలింగ్ కార్మికుల సంక్షేమానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఎస్‌సీకేఎస్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్, నాయకులు సమ్మన్న, శ్రీనివాస్, సురేష్, సాగర్, సంతోష్, సన్ని పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 9, 10వ తరగతులు చదువుతున్న బీసీ, ఈబీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మంత్రి వివేక్‌వెంకటస్వామి



దేవులవాడలో పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

కోటపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని దేవులవాడ గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దవాఖానా)ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వైద్య ఆరోగ్యం అందుబాటులో లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని ఆయన పేర్కొన్నారు. పల్లె వాసులు అనారోగ్యం పాలైతే పట్టణాలకు వెళ్లాల్సిన పని లేదని పల్లెల్లోనే వైద్యం అందుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలువురు లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి అరుణశ్రీ, తహసీల్దార్ రాఘవేందర్‌రావు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలి



శివలింగాపూర్‌లో పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

చెన్నూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టాలని రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్‌వెంకట స్వామి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని శివలింగాపూర్ గ్రామంలోని జీఆర్ఆర్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ పత్తికి రూ. 8100 మద్దతు ధర ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పడకేసిన పల్లె ప్రగతి

- గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలు
- మరమ్మతులకు నోచుకోని పంచాయతీ ట్రాక్టర్లు
- నిధుల లేమితో కూనరిల్లుతున్న గ్రామపంచాయతీలు
- ప్రత్యేక పాలనలో పట్టింపు కరువు
- అవస్థల్లో ప్రజలు, పట్టించుకోని అధికారులు

కాసిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా నిధుల లేమితో పల్లె ప్రగతి పడకేసింది. పల్లెలను పట్టించుకునేనాథుడు లేక పంచాయతీ పాలన గాడి తప్పింది. 2024 జనవరి 31తో ముగిసిన సర్పంచుల పదవీ కాలం నాటి నుంచి ప్రత్యేకాధికారుల పాలనే కొనసాగుతుంది. పంచాయతీలకు ప్రత్యేక బడ్జెట్ లేక స్థానిక సంస్థల అభివృద్ధి, సంక్షేమం కుంటుపడింది. గ్రామాల్లో సానిటేషన్, డ్రైనేజీల్లో పూడిక తీతలు లేక మురుగునీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పల్లెల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలనే తరలించే ట్రాక్టర్లకు మరమ్మతులు లేకపోవడంతో మూలన పడ్డాయి. దీంతో చెత్తతో దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలో 306 పంచాయతీల్లో 480 ట్రాక్టర్లు మంజూరు చేయగా సగానికి పైగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శులు సగటున రూ. 2 లక్షల వరకు అప్పులు చేసి అవస్థలు పడుతున్నారు. పంచాయతీల నిర్వహణ భారంగా మారిందని కార్యదర్శులు చేతులెత్తేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పల్లె ప్రకృతి వనాలపై పర్యవేక్షణ లేకపోవడంతో పశువులకు అడ్డాలుగా మారాయి.

నిలిచిపోయిన కేంద్రం నిధులు

గ్రామపంచాయతీల పాలక మండలి గడవు ముగిసి 23 నెలలు కావస్తుంది. అయినప్పటికీ పంచాయతీ ఎన్నికలపై స్పష్టత రావడం లేదు. పాలక మండలి ఉంటేనే కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. ఈ లెక్కన రాష్ట్రానికి ఏటా రూ. 1564 కోట్ల నిధులను విడుదల చేస్తుంది. మరో నెల రోజులు గడిస్తే 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవచ్చని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. స్థానికంగా పంచాయతీలకు వచ్చే ఇంటి పన్నుల వసూళ్లను స్థానిక అవసరాలకు వినియోగిస్తామంటే ట్రెజరీల్లో జమ చేసిన డబ్బులకు ప్రభుత్వం ఫ్రీజింగ్ విధించింది. దీంతో డబ్బులు విడుదల చేయించుకోవడానికి కార్యదర్శులు నానా అవస్థలు పడుతున్నారు.



దేవాపూర్‌లోని కాశీరాంబస్తీలో పేరుకుపోయిన చెత్త నిల్వలు

మరమ్మతులకు నోచుకోని పంచాయతీ ట్రాక్టర్లు

గ్రామపంచాయతీల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు గతప్రభుత్వం ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. జిల్లాలో 480 ట్రాక్టర్‌లను వాయి దాల పద్ధతిలో చెల్లించేందుకు ఒప్పందం చేసుకుని ట్రాక్టర్‌లను పంచాయతీలకు చేర్చింది. కానీ ట్రాక్టర్ల అప్పులు తీరక ముందే కొన్ని ట్రాక్టర్లు పాడై పోయాయి. వీటి నిర్వహణకే కష్టంగా మారిన కార్యదర్శులకు మరమ్మతులు చేయించే ఆర్థిక స్థోమత లేక పంచాయతీ కార్యాల యాల ఆవరణలో ఉంచారు.

దీంతో చెత్త తరలించేందుకు కొన్ని పంచా యతీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక పోవడంతో గ్రామాల్లో చెత్త నిల్వలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది.

ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

గొంది వెంకటరమణ, సామాజిక కార్యకర్త, దేవాపూర్

గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు చెత్త తర లింపులో శ్రద్ధ చూపాలి. వీధి దీపాలు లేక ప్రజలు చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. చీకట్లో ప్రజలు తిరగడం వల్ల విషపురుగుల నుంచి ప్రమా దం ఉంది. కనీసం వీధి లైట్లను కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి.



ముత్యంపల్లి పల్లె ప్రకృతి వనంలో తిరుగుతున్న గేదెలు

అప్పుల ఊబిలో కార్యదర్శులు

గ్రామపంచాయతీని సక్రమంగా నిర్వహించాలంటే కార్యదర్శులు అప్పులు చేయక తప్పడం లేదు. చిన్న పంచాయతీల్లో నెలకు రూ. 30 వేలు, పెద్ద పంచాయ తీల్లో లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో పెరిగిన అప్పులకు వడ్డీలు కట్టలేక కార్యదర్శులు కొందరు అవస్థలు పడుతున్నారు. ఆర్థిక భారంతో, పని ఒత్తిడితో కార్య దర్శులు మనో వేదనకు గురవుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు 9న జిల్లా వ్యాప్తంగా బంద్ ప్ర కటించి పంచాయతీల నిర్వహణ తమ వల్ల కాదని, ట్రాక్టర్ల తాళాలను మండల అధి కారులకు అప్పగించి నిరసన తెలిపారు. అయినా నిధులు లేక పంచాయతీల నిర్వహణ కార్యదర్శులను తీవ్రంగా కృంగదీస్తుంది. పల్లె ప్రకృతి వనాల నిర్వహణను ఎన్ఆర్ ఈజీఎస్ మూడేళ్లు నిర్వహించింది. అనంతరం గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రకృతి వనాల నిర్వహణ లోపించడంతో పశువులకు అడ్డాలుగా మారాయి.

డ్రైనేజీలో దిగబడిన ఆర్టీసీ బస్సు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో గల పాఠశాలకు విద్యార్థులకు చేరవేసే ఆర్టీసీ బస్సు బుధవారం సాయంత్రం హమాలీవాడ డ్రైనేజీలో దిగబడింది. రాజీవ్‌నగర్ లోని పాఠశాల నుంచి సాయంత్రం విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న క్రమంలో హమాలీవాడలో వర్షం నీటి గుంతను డ్రైవర్ గమనించాడు. బస్సు వెనక్కి తీస్తున్న క్రమంలో పక్కన డ్రైనేజీలో ముందు టైరు దిగబడింది. ఈ ప్రమాదంతో విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. వెంటనే బస్సులో నుంచి విద్యార్థులను దించి మరో బస్సును ఏర్పాటు చేసి విద్యార్థులను పంపించే వరకు చాలా సమయం పట్టింది. క్రేన్‌తో డ్రైనేజీలో నుంచి బస్సును తీశారు. పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చర్చించుకున్నారు.

మండల పంచాయతీ అధికారి పర్యటన

తాండూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదారం గ్రామంలో బుధవారం మండల పంచాయతీ అధికారి అనిల్‌కుమార్ పర్యటించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులను అప్‌డేట్ చేయాలని సూచించారు. అనంతరం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంటింటికి తడి, పొడిచెత్తను వేరుగా సేకరించాలని పేర్కొన్నారు. రోడ్లకిరువైపులా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించారు.

గ్రంథాలయంలో సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, నవంబరు12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గ్రంథాలయంలో సమస్యలు పరిష్కరించాలని పోటీ పరీక్షల అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట అభ్యర్థులు బుధవారం మాట్లాడుతూ గ్రంథాలయంలోని సమస్యల గురించి కొన్నినెలలుగా ఉన్నతాధికారులకు విన్నవించుకుంటున్న పట్టించుకోవడం లేదన్నారు. గ్రంథాలయంలోని సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా ఇష్టానుసారంగా సమ యపాలన సాగిస్తున్నారన్నారు. దీంతో గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చే పాఠకులకు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే గ్రంథాలయంలో తాగు నీటిసమస్యల సైతం జఠిలంగా ఉందని తెలిపారు. సమయపాలన పాటించని గ్రంథాలయ సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పీడీఎస్‌యూ కార్యవర్గం

లక్సెట్టిపేట, నవంబరు, 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శివరాం, ఉపాధ్యక్షుడిగా మణికంఠ, సహాయ కార్యదర్శిగా రోహిత్, కోశాధికారిగా సాయిసాగర్‌లను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 15మందిని ఏరియా కమిటీగా నియమించినట్లు పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ తెలిపాడు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఏరియా మహాసభల్లో భాగంగా నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్తిక్, వంశీ, అంజి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నస్పూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టే నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు, కార్మికులు అధికా రులకు అందజేశారు.

చకచకా.. ఆసుపత్రి నిర్మాణ పనులు

(5వ పేజీ తరువాయి)

గరిష్టంగా మూడేళ్ల కాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో యంత్రాంగం ఉంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయితే మంచిర్యాల, కొమరంభీం జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే అవకాశాలు అనేకం ఉన్నాయి. ఆసుపత్రిని మొత్తం 650 పడకల సామర్థ్యంతో నిర్మిస్తుండగా, 425 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 225 పడకలతో మాతా, శిశు ఆరోగ్య కేంద్ర భవనాలను నిర్మించనున్నారు.

ఎంసీహెచ్ కూడా అక్కడే....

ప్రస్తుతం గోదావరి సమీపంలో ఉన్న మాతా, శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)ను కూడా సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రి ప్రాంగణంలోకి మార్చనున్నారు. ఈ మేరకు ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక భవన నిర్మా ణాన్ని చేపట్టారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎంసీ హెచ్ రెండు ఒకే ప్రాంగణంలో నిర్మించడం కూడా రోగులకు వైద్యసేవల పరంగా అందుబాటులో ఉండనున్నాయి. ఎంసీహెచ్ గోదావరి సమీపంలో ఉండటంతో వర్షాకాలంలో ప్రతియేటా వరద ముంపునకు గురవుతోంది. దీంతో అక్కడ చికిత్స పొందే గర్భిణులు, బాలింతలతోపాటు చిన్నారులను హుటాహుటిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించాల్సి వస్తోంది. ఈ క్రమంలో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజల అవస్థలు దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఎంసీహెచ్‌ను ఐబీ చౌరస్తా సమీపంలోకి మార్చాలనే పట్టుదలతో మొదటి నుంచీ ఉన్నారు. ఆయన ఆకాంక్ష మేరకు ఐబీ చౌరస్తా సమీపంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పురుడు పోసుకుంది.

ఆసుపత్రులకు అనువైన స్థలం...

ఐబీ సమీపంలో ఆసుపత్రుల నిర్మాణం కోసం కేటాయించిన స్థలం అన్ని విధాలా అనువైనదనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఎంపిక చేసిన స్థలానికి ఎదురుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉండటం, వైద్యం కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటుందని అప్పటి అధికారులు సైతం అభిప్రాయ పడ్డారు. పైగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉండటంతో బస్సుల్లో ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉండనుంది. బస్సు దిగిన వెంటనే ఆసుపత్రిలో అడుగు పెట్టే వెసులుబాటు కలుగనుంది.

మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి వివేక్

భీమారం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం గొల్లవాగు ప్రాజెక్టులో 92 వేలు, రెడ్డిపల్లిలో 12 వేలు, పోలంపల్లిలో 12 వేలు, మద్దికల్‌లో 15 వేలు, ఊర చెరువులో 15 వేల చేప పిల్లలను వదిలారు. గొల్లవాగు ప్రాజెక్టుకు పుష్పాలతో హారతి ఇస్తూ చేప పిల్లలను విడిచి పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేప పిల్లలను రక్షించుకోవాలని సూచించారు. భీమారంలో చేపల మార్కెట్‌కు కృషి చేస్తానని పేర్కొన్నారు. మత్స్యకారులకు ఇబ్బంది కలుగకుండా ప్రాజెక్టు కట్ట వెంట విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తానన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. మంత్రి మత్స్యకారులు పలు సమస్యలను విన్నవించారు. ప్రాజెక్టులో చెట్లు ఉన్నాయని, చేపలు పట్టేటప్పుడు వలలకు ఇబ్బంది అవుతుందని చెట్లను తొలగించేందుకు కృషి చేయాలని మంత్రికి విన్నవించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మత్స్యశాఖ డీఈ రామకృష్ణ ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చెన్నూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో మోహన్ పేర్కొన్నారు. మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరంలో భాగంగా బుధవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎంవీ పట్వర్ధన్, వైస్ ప్రిన్సిపల్ కిశోర్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సర్వర్ పాషా, పంచాయతీ కార్యదర్శి సిరాజుద్దీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడెంగుట్టలో శిథిలావస్థలో బస్‌షెల్టర్

- కార్తీక మాసంలో భక్తులకు తప్పని తిప్పలు..
- చెట్టు కింద భక్తులు నిలబడి వాహనాల కోసం ఎదురు చూపు



గూడెంగుట్ట వద్ద ఓ చెట్టు కింద నిలబడి బస్సుల కోసం వేచి చూస్తున్న భక్తులు(ఫైల్)

దండేపల్లి నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గూడెం గ్రామం ఒక పుణ్యక్షేత్రం...మూడు దేవాలయాలు సమాహారం. ఇక్కడికి నిత్యం వివిధ జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు గూడెం దేవస్థానంకు దర్శనం కోసం వస్తూంటారు. అసలే కార్తీక మాసం కావడంతో ప్రతిరోజు వేలాది మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకుంటున్నారు. దర్శనం పూజలు అనంతరం తిరిగి వెళ్లిడానికి ఆలయ సమీపంలో బస్సు వచ్చే వరకు సేదతీరుదామంటే కనీసం బస్‌షెల్టర్ లేకపోవడంతో వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదన్నా రు. శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానం సమీపంలో ఉ న్న ప్రధాన రహదారి పక్కన ఉన్న బస్‌షెల్టర్ పూ ర్తిగా శిథిలమై ఏళ్లు గడుస్తున్నా సంబంధిత శాఖ అధి కారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో స్వా మి దర్శనం కోసం వచ్చే భక్తులు చెట్ల నీడ కింద ఉం టు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికంగా ఉన్న హోటల్‌లో దుకాణాల్లో కూర్చుని పడిగాపులు కాయాల్సి వస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నాళ్ల క్రితం భక్తుల సౌకార్థం కోసం ఓకంపెని స్వచ్ఛంద సంస్థ వారు బస్‌షెల్టర్ నిర్మించారు. అది ఇప్పుడు పూర్తిగా శిథిలమై పెచ్చులు ఊడుతూ కూలడానికి సిద్ధంగా ఉంది. శిథిలమైన బస్‌షెల్టర్‌ను తొలగించి భక్తులకు అనుగుణంగా కొత్త బస్ షెల్టర్‌ను నిర్మించేందుకు స్వచ్ఛంద సంస్థలు గాని, దేవస్థానం వారు గాని దాతల సహకారంతో, ఇతర వ్యాపార సంస్థలు ముందుకు వచ్చి దేవస్థానం సమీపంలో నూతన బస్‌షెల్టర్ నిర్మించాలని దర్శనం కోసం వచ్చే భక్తులు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన బస్టాండ్

నిత్యావసర సరుకుల పంపిణీ

జన్నారం, నవంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోటిగూడ గ్రామంలో శివశక్తి సామాజికసంస్థ ఆధ్వర్యంలో 18 మంది నిరుపేద కుటుంబీలకు 46వేల విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ అడ్మిన్ పాలాజి శ్రీనివాస్, చేపూరి గోపాల్ మాట్లాడుతూ 2023 శివరాత్రిలో సంస్థ స్థాపించామని, పేదల కోసం నిత్యం సంస్థ పని చేస్తుందన్నారు. గ్రామస్థులు శ్రీనివాస్, భూమారెడ్డి పాల్గొన్నారు.

భీమిని ఎంపీఓ గా మహేష్

భీమిని, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : భీమిని మండల ఎంపీఓగా కడాల మహేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ 2 ద్వారా ఎంపికైన మహేష్‌ను ఎంపీడీఓ గంగామోహన్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వేణు గోపాల్, సీనియర్ అసిస్టెంట్ గోపతి రవీందర్, కార్యదర్శి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.



పెద్ద ధర్మారం రహదారి పక్కన నరికిన చెట్లు

అవెన్యూ ప్లాంటేషన్ చెట్లు నరికివేత

కాసిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్ద ధర్మారం రహదారి పక్కన ఉన్న అవెన్యూ ప్లాంటేషన్ 13 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్న ధర్మారం నుంచి పెద్ద ధర్మారంనకు వెళ్లే రహదారి ఇరు పక్కల 8 ఏళ్ల క్రితం ప్రభుత్వం మొక్కలు నాటింది. అవి పెరిగి పెద్దవై వాహనదారులకు నీడను ఇస్తున్నాయి. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు 13 చెట్లను నరికివేయడం తీవ్ర కలకలం రేపుతుంది. చెట్లను రక్షించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చెట్లు నరికిని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

గూడెంలో సామూహిక వ్రతాలు

దండేపల్లి నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులతో కార్తీక సందడి నెలకొంది.. ఉదయం నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజల నడుమ గోదావరి నదిలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు కుటుంబ సమేతంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నోముకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రావి చెట్టు, ప్రధానలయ ఎదుట గల ధ్వంజస్తంభం వద్ద ఉసిరికాయలతో కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రవత్తులు చాటుకున్నారు.



గూడెం శ్రీసత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

- రాత్రివేళల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- జిల్లాలో 8.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
- చలితో పాటు శీతలగాలుల ప్రభావం
- గజగజ వణుకుతున్న జనం
- వృద్ధులు, చిన్న పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



ఆసిఫాబాద్ పట్టణంలో కమ్మేసిన పొగమంచు

చలి పంజా



సిర్పూర్(టి)లో చలిమంట కాగుతున్న ప్రజలు

ఆసిఫాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉష్ణోగ్రతలు ఊహించని స్థాయిలో పడిపోయాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే చలి పంజా విసురుతోంది. దీంతో అటవీ ప్రాంత గ్రామాలు చలిదెబ్బకు గజగజ వణికి పోతున్నాయి. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్లలో చలి తీవ్రత పెరగడంతో ఉదయం పది, పదిన్నర గంట లైనా జనం రోడ్డెక్కని పరిస్థితి నెలకొన్నది. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. గడిచిన ఐదు రోజుల వ్యవధిలో ఉష్ణోగ్రతలు ఊహించని మార్పులకు లోనయ్యాయి. మధ్యలో తుఫాన్ ప్రభావంతో కొన్ని రోజులు కాస్తంగా చలి తీవ్రత తగ్గినప్పటికీ నాలుగైదు రోజుల్లో ఒక్క సారిగా చలితీవ్రత పెరిగింది. రాష్ట్రంలో నే అత్యల్పంగా లింగాపూర్‌లో మంగళవారం 8.7 డి గ్రీలు, బుధవారం సిర్పూర్-యూలో 10.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. మధ్యాహ్న 12 గం టల వరకు కూడా చలిగాలులు వీయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగురోజులుగా 8.7 నుంచి 11.5డిగ్రీ మధ్యే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో జనం రోడ్లపై స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి కనిపించడం లేదు.

● మారుమూల గ్రామాల్లో..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఉన్న మారుమూల గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రైతులు, రైతులు కూలీలు రోజు వారి పనులు చేసుకునేందుకు కూడా బయటకు రాలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా కెరమెరి, జైనూర్, వాంకిడి, తిర్యాణి, సిర్పూర్(యు), లింగాపూర్, బెజ్జూరు వంటి మండలాల్లో ఉష్ణోగ్రతలు మరింత తక్కువ నమోదు అవుతున్నాయి. బుధవారం పూర్తి అటవీ ప్రాంతాలైన జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాణి, లింగాపూర్ మండలాల్లో అత్యల్పంగా 10.2 డిగ్రీల స్థాయికి పడిపోయినట్లు గణంకాలు చెబుతున్నాయి. పొగ మంచు కూడా విపరీతం కురుస్తుడడంతో చర్మ సంబంధ వ్యాధుల బారిన పడి చికాకులు ఎదుర్కొంటున్నారు. అలాగే ఉదయం వేళల్లో పనులకు వెళ్లె రైతులు, రైతు కూలీలకు గాలిలో తేమ కారణంగా శ్వాస సంబంధమైన వ్యాధులు కూడా ఎక్కువగానే నమోదు అవుతున్నట్లు వైద్యుల మాటల్ని బట్టి అర్థమవుతుంది. ముఖ్యంగా పత్తి తీసే సీజన్ కావడంతో రైతు కూలీలు పనులకు వెళ్లాలంటేనే భయ పడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. సాధారణంగా కూలీలు వ్యవసాయ క్షేత్రాలకు ఉదయం తొమ్మిది గంటలకు వెళ్లి సాయంతం అయిదు గంటల వరకు పని చేయడం రివాజు. తాజా పరిస్థితులతో పది, పదిన్నర గంటలు దాటితే తప్ప కూలీలు చేలకు రాక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఉదయం, రాత్రి వేళల్లో దూర ప్రాం తాలకు వెళ్లె ప్రయాణికులు కూడా చలిదెబ్బకు తమ ప్రయాణాలను పగటి వేళలకు మార్చుకుంటున్నారు. ఉదయం తొమ్మిది, పది గంటలు దాటితే తప్పా కూరగాయల మార్కెట్‌లలో జనం కనిపించడం లేదు. దాంతో చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు చలితో పాటు మరో వైపు శీతలగాలులు వీస్తుండడంతో ప్రజలు దగ్గు, దమ్ము, జ్వరాల బారిన పడుతున్నారు.

● వ్యాధులతో అప్రమత్తం..

వాతావరణంలో మార్పుల కారణంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇస్నోఫిలియా వ్యాధిగ్రస్తుల సం ఖ్య పెరుగుతున్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రతి ఏడాది డిసెంబర్, జనవరి మాసాల్లో ఈ వ్యాధి బారిన పడిన బాధితుల సంఖ్య అధికంగా నమోదు అవుతున్నట్లు చెబుతున్నారు. చలితీవ్రత అధికంగా ఉన్న సమయంలో సరైన రక్షణ లేకుండా చలిగాలిలో తిరిగే వారిలోనే ఈ లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. రక్తంలో ఎర్రకణాల సంఖ్య పడిపోయి తెల్ల రక్త కణాలు పెరగడం వల్ల ఇస్నోఫిలియా ప్రభావం పెరుగుతుందని ఫలితంగా దీని బారిన పడిన బాధితులు దగ్గు, జల్బు వంటి అలర్జీలతో పాటు ఒంటిపై దురద, దద్దుర్లు రావడం వంటి సమస్యలకు గురవుతారు. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా రక్తంలో తేడా వల్ల వ్యాధి ముదిరి దీర్ఘకాలిక వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న కొద్ది 0-5 చిన్నారుల్లో శ్వాస సంబంధమైన సమస్యలు అధికంగా కనిపిస్తాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తాయి. శ్వాసకోశ సంబంధమైన రుగ్మతలు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. జరం లక్షణాలు కనిపించక పోయినా చిన్న పిల్లలకు దగ్గు, జలుబు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

ఐదు రోజుల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా..

తేదీ	ఉష్ణోగ్రతలు
నవంబరు 12	10.2 డిగ్రీలు
నవంబరు 11	8.7 డిగ్రీలు
నవంబరు 10	10.9 డిగ్రీలు
నవంబరు 9	11.5 డిగ్రీలు
నవంబరు 8	11.8 డిగ్రీలు

జాగ్రత్తలు పాటించాలి..

- డాక్టర్ సత్యనారాయణ, ఆసిఫాబాద్



ప్రతి ఏడాది చలికాలంలో చలి సంబంధ వ్యాధుల తీవ్రత అధికంగానే ఉంటుంది. ఇస్నోఫిలియా కారణంగా తెల్ల రక్త కణాల శాతం పెరిగి అలర్జీ బారిన పడుతారు. అస్తమ, బ్రాంకైటీ స్ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలి. చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. చల్ల గాలులకు బయట తిరిగేటప్పుడు జాగ్రత్తలు పాటించడం మంచిది. చిన్న దెబ్బ తగిలినా, కాలిన గాయాలైనా ఈ సీజన్‌లో మానడం చాలా కష్టం.

ఆన్‌లైన్ మోసం కేసులో మరో నిందితుడి అరెస్టు



మాట్లాడుతున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ మోసం కేసులో మరో నిందితుడైన మిథుల్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసిఫాబాద్ పోలీసుస్టేషన్‌లో జూన్ 4న టెలిగ్రాం లింకు ద్వారా బ్యాంకు ఖాతా నుంచి రూ. 1,66,267లను ఆన్‌లైన్‌లో దోపిడీ చేశారని అన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేశామని చెప్పారు. ఈ కేసులో నిందితులైన పంకజ్, శైలేష్‌ను ఇది వరకే అరెస్టు చేశామని అన్నారు. మరో నిందితుడైన మిథుల్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని తెలిపారు. ఆన్‌లైన్ మోసం చేసిన కేసులో నిందితులను అరెస్టు చేయడానికి కృషి చేసిన ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్, డీఫోర్‌సీ బృందాన్ని ఆయన అభినందించారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు



బస్టాండులో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆసిఫాబాదరూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగిన బాంబు సంఘటనను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో రద్దీ ఉండే ప్రాంతాలు బస్టాండు, మార్కెట్, కలెక్టరేట్ తదితర కూడళ్ల వద్ద తనిఖీలు చేపట్టారు.

విద్యార్థులకు అభినందన

సిర్పూర్(టి), నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్ల లక్సెట్టిపేటలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన గురుకుల విద్యాలయ సంస్థ కాళేశ్వరం జోన్ 11వ జోనల్ స్థాయి పోటీల్లో సిర్పూర్(టి) మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటడంతో బుధవారం పలువురు అభినందించారు. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ రాష్ట్ర జట్ల ఎంపిక

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఎస్‌జీఎఫ్ అండర్-19 నెట్‌బాల్ పోటీలకు రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేశారు. ముఖ్య అతిథిగా డీఐఈవో రాందాస్, ప్రిన్సిపాల్ మహేశ్వర్, ఆదిలాబాద్ కార్యదర్శి బాబురావు పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీల్లో 60 మంది క్రీడాకారులు పాల్గొనగా 12 మంది బాలురు, 12 మంది బాలి కలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామని అన్నారు. వీరు ఈ నెల 15 నుంచి 17 వరకు మహబూబాబాద్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

వ్యవసాయ పనిముట్లు అందజేత

లింగాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాముల్‌ధరా, వంకామద్ది గ్రామాల్లోని రైతులకు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకంలో భాగంగా డీఆర్‌డీఏ వాటర్ షెడ్ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ పనిముట్లు అందజేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి అంజనేయులు, టెక్నికల్ అధికారి హైమద్ సూచించారు.

చేప పిల్లల విడుదల

సిర్పూర్(టి), నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 25 చెరువులలో బుధవారం మత్స్యశాఖాధికారులు 7.06 లక్షల చేప పిల్లలను జార విడిచారు. ఫీల్డ్ ఆఫీసర్ మధుకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన చేప పిల్లలను జార విడి చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పోశం తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ప్రత్యేక పూజలు

కౌటాల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కంకాలమ్మ గుట్టపై బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కంకాలమ్మ గుట్టపై ప్రతిష్ఠించనున్న రమా సహిత సత్యనారాయణ స్వామి గరత్మంతుడు విగ్రహాల పూజను వేదపండితులు మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కనకయ్య తెలిపారు.

జన జాగరణలో భాగస్వాములు కావాలి

కాగజ్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 22 నుంచి డిసెంబరు 15 వరకు నిర్వహించే జన జాగరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేశ్ అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన వివిధ క్షేత్రాల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎంపీవోగా బాధ్యతల స్వీకరణ



ఎంపీవోను సన్మానిస్తున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

జైనూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జైనూరు మండల ఎంపీవోగా భుక్యా శశికుమార్‌ను నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇన్‌చార్జి ఎంపీవోగా విధులు నిర్వర్తించిన మోహన్ యధావిధిగా సీనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వర్తిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన శశికుమార్‌ను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సన్మానం చేశారు. అనంతరం ఎంపీడీవో సుధా కర్‌రెడ్డితో కలిసి మండ లంలోని మార్లవాయిలో ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని చెప్పారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మోహన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈజీఎస్ సిబ్బంది, సార్మెడీ జుగునాక దేవరావ్, మార్కెట్ డైరెక్టర్ లింగు, గ్రామస్థులు సోయం దినకర్‌షావ్, హన్మంత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): తిర్యాణి మండల నూతన పంచయాతీ అధికారిగా పసన ప్రశాంత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యదర్శులు రాజేష్, సతీష్, సాయిరాంగౌడ్, తిరుపతి, రాజేశ్వరి, సిబ్బంది సాగర్‌గౌడ్, రాజేందర్, నరేష్, వెంకటేష్, తదితరులు అభినందించారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల పంచాయతీ అధికారిగా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో శ్రీనివాస్ నియామకమయ్యారు. కాగా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం బెజ్జూరులో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనను అభినందించారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారికి నోటీసులు జారీ

వాంకిడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలం గోయగాం గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా దాబా హోటల్ నిర్వహిస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ కవిత బుధవారం ఒక ప్రకనటలో తెలిపారు. గోయగాం సమీపంలోని ప్రభుత్వ భూమిని గత 2023లో ఆర్టీఏ చెక్ పోస్టు నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఆర్టీఏ అధికారులు ఆ స్థలంలో చెక్ పోస్టు నిర్మాణాలు ఏర్పాటు చేయక పోవడంతో స్థానికులు స్థలాన్ని కబ్జా చేసి హోటల్ ఏర్పాటు చేశారని తెలిపారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి హోటల్ నిర్మించిన యజమానులకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. త్వరలోనే అక్రమ నిర్మాణాలను తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శత జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో డిసెంబరు 26న నిర్వహించే సీపీఐ శత జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పూర్తి చేసుకుంటుందన్నారు. శత జయంతి ఉత్సవాలను దేశ వ్యాప్తంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సత్యనారాయణ, సాయికుమార్, చిరంజీవి, ఉపేందర్, దివాకర్, ప్రకాష్, మహేష్, అజయ్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మెడికల్ కళాశాలలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మికి ఏఐటీయూసీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు రాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే వేతనాలు చెల్లించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్, చిరంజీవి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యవర్గం

కాగజ్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండల టీఎస్‌యూటీఎఫ్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మహేష్, ఉపాధ్యక్షులుగా భరత్, సబితారాణి, కోశాధికారిగా సురేష్‌కుమార్, కార్యదర్శులుగా వేణి, రాష్ట్రపాల్, జీవన్‌లాల్, రామకృష్ణ, రంజిత్‌రాజ్, రజి అహమ్మద్ ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సురేందర్, కో కన్వీనర్లుగా అంజయ్య, గంగారాం, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కమిటీ కన్వీనర్‌గా శివానంద్, కో కన్వీనర్‌గా పవన్‌కుమార్, మహిళా కమిటీ కన్వీనర్‌గా భరాతి, కో కన్వీనర్‌గా హరిక, అనూష, లీల, క్రీడా కమిటీ కన్వీనర్‌గా పుష్పలత, సభ్యులుగా ఊర్మిళ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్‌కమలాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి పాల్గొన్నారు.

శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

బెజ్జూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన కుల దురహంకార హత్యకు గురైనశ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని ఆదివాసీ నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, బక్కన్న, శంకర్, బాపు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జైనూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్‌రావ్ అన్నారు. మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదురర్కొంటున్న సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్ట నున్న ఆందోళన కరపత్రాలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు సుదీర్ఘం కాలం పాటు సమస్య లతో సతమత మవుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పార్వతీబాయి, నాందేవ్, భిక్కు, లక్ష్మణ్‌రావ్, వసంత్‌రావ్, అరుణ్, అరవింద్, ధృపదబాయి, మీనాక్షి, శశికళ, పారుబాయి, సునిత, నిర్మల, సరోజ, లక్ష్మి, సందీప్, బాదిరావ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్నద్ధం చేయాలి

వాంకిడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని డీఐఈవో రాందాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ కళాశాలను బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, విద్య బోధనేత, తదితర అంశాలపై అధ్యాపకులు విద్యార్థులను అడిగి తెలుసుకునాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. రానున్న ప్రాక్టికల్ పరీక్షల కోసం విద్యార్థుల ను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఎస్‌ఓ మీనా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఐఈవో రాందాస్

పరిశీలించి.. విధుల తీరు తెలుసుకుని..



విద్యార్థులకు పోలీసు విధులు వివరిస్తున్న ఎస్సై

పెంచికలపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ ఉండే విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించి అధికారు విధులను తెలుసుకున్నారు. మండలంలోని బొంబాయి గూడ ప్రాథమికోన్నత పాఠశాలలో 4, 5, 6వ తరగతి విద్యార్థులు 30 మంది బుధవారం క్షేత్రపర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్, పోలీసు స్టేషన్, ఎంపీడీవో, ఎంఆర్సీ కార్యాల యంతో పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సేవలను పరిశీలించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు సిబ్బంది విధులు, విభాగాలు, ప్రజలకు ఏ రకంగా సేవలు అందు తున్నాయో విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోలీసు విధులను ఎస్సై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాఫర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.